

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 275 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 01, సెప్టెంబర్ 2025 | పేజీలు 4 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







# ప్రజల గోడు పట్టింపెన్నడు

దివ్యాంగులను దేశ స్థాయిలో మోసగిస్తున్న ప్రజా ప్రభుత్వం

కాలేశ్వరం ప్రాజెక్టు చర్చ కోసమే అసెంబ్లీ సమావేశాలు పెట్టారా

సఖ్యతలేని సమయానుకూలమైన చర్చలు

కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసేదెన్నాడు

42 శాతం బీసీ రిజర్వేషన్ పై ఆర్డినెన్స్, బిల్లు, రెండు ఆమోదం పొందాయా

6వ సమావేశం వరకు సాగదీయబడుతున్న కాలేశ్వరం పంచాయతీ

తెలంగాణ ప్రజలకు ఏందీ తలనొప్పి.. ఎంతకాలమీ నిందలు

రైతులు ప్రాణాలు తీసుకుంటున్నారు కనిపించడం లేదా

సమస్యలు బారులు తీరుతున్న ప్రజాసేవపై మనసు ఎందుకు రావడం లేదు

నీతి మాటలకు కొదువ లేదు పనులు చేయడానికి మనసు రాదు : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రజా పాలనలో సాధారణ ప్రజలు మాత్రమే ఇబ్బందులు పడుతున్నారని డాక్టర్ బరిగెల శివ తన ఆవేదన వ్యక్తపరిచారు.ఆదివారం హైదరాబాద్ జై భీమ్ కార్యాలయం సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం ప్రవేశపెడుతున్న మద్యంతర విధివిధానాల వల్ల సాధారణ ప్రజలు హరిగోశపడుతున్నారని తెలిపారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను ఎప్పుడు చేస్తారంటూ తెలంగాణ మహిళలు ఆతృతంగా ఎదురుచూస్తున్నారన్నారు.అంధకారంలో మునిగిపోయిన వరద బాధితులను ఆదుకునేది ఎప్పుడు అంటూ గుర్తుకు చేశారు.ఆదరణకు నోచుకోని ప్రజలు లక్షల్లో,కోటికి పైన కలరని ఉన్నపాటుగా ప్రజలకు సహాయం చేసి జవాబుదారీతనాన్ని ప్రదర్శించాల్సిన ప్రజా పాలన ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్ట్ అక్రమ నిర్మాణం అంటూ అసెంబ్లీని ఉగ్రూతలూగిస్తున్నారన్నారు.అదే సందర్భంగా కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ కర్తయైన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను నిందలపాలు చేస్తూ తెలంగాణ ప్రజల మధ్య దోషిగా చూపించాలని ఏదైతే ప్రయత్నాలు చేస్తున్నారో అలాంటి సందర్భంలోనే కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిన క్లాస్ 1 కాంట్రాక్టర్స్ అయినా మెగా కృష్ణారెడ్డి మై హెూమ్ రామేశ్వరరావు లకు ప్రస్తుత ప్రభుత్వంలో ఎందుకు కాంట్రాక్టు పనులు కట్టబెడుతున్నారన్నారు.కాలేశ్వరం ప్రాజెక్టు కట్టడంలో క్రియాశీలక పాత్ర పోషించిన కాంట్రాక్టర్లపై చర్యలు

- మిగతా 2లో..



# ఎమ్మెల్యేగా పోటీకి 21 ఏళ్లు చాలు..

రాజ్యాంగం సవరించాలి: రేవంత్ రెడ్డి

కేరళలో ఎంపీ మెరిట్ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

2029లో రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని యువతకు పిలుపు

బీజేపీ యువత హక్కులను కాలరాస్తోందని తీవ్ర విమర్శలు

ఎమ్మెల్యేగా పోటీ చేసే కనీస వయసును 21 ఏళ్లకు తగ్గించాలని డిమాండ్

ఓటు హక్కు, రాజ్యాంగ పరిరక్షణకు అందరూ కలిసి రావాలని విజ్ఞప్తి

తెలంగాణలో విద్య, ఆర్థిక రంగాల అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన సీఎం




హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

దేశంలో ప్రతి ఒక్కరి ఓటు హక్కును, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు జరుగుతున్న పోరాటంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. 2029లో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు యువత సంకల్పం తీసుకోవాలని ఆయన కోరారు. ఆదివారం కేరళలోని అలప్పుజలో కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ నిర్వహించిన 'ఎంపీ మెరిట్ అవార్డ్స్-2025' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే కనీస వయసును 21 ఏళ్లకు తగ్గించాలని కీలక డిమాండ్ చేశారు. "21 ఏళ్లకే ఐఏఎస్ అధికారులు జిల్లాలను సమర్థంగా పరిపాలిస్తున్నప్పుడు, అదే వయసున్న యువకులు ఎమ్మెల్యేలుగా ఎందుకు పోటీ చేయకూడదు?" అని ప్రశ్నించారు. దీని కోసం రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గతంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయసును 18 ఏళ్లకు తగ్గించారని గుర్తుచేశారు. 2026లో జరగబోయే

# పాఠ్యపుస్తకాల్లో ట్రాన్స్‌జెండర్ల అంశాలు

సుప్రీంకోర్టును ఆశ్రయించిన విద్యార్థిని



హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

దేశవ్యాప్తంగా పాఠశాల విద్యార్థులకు బోధించే పాఠ్యాంశాల్లో ట్రాన్స్‌జెండర్ల హక్కులు, లింగ గుర్తింపు, లింగ సమానత్వం వంటి అంశాలను చేర్చాలని కోరుతూ సుప్రీంకోర్టులో ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. 12వ తరగతి చదువుతున్న కావ్య ముఖర్జీ అనే విద్యార్థిని ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేయడం గమనార్హం. న్యాయవాది అనిల్ కుమార్ ద్వారా దాఖలు చేసిన ఈ పిటిషన్‌లో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ప్రస్తుతం ఎన్‌సీఈఆర్‌టీ, రాష్ట్రాల ఎస్‌సీఈఆర్‌టీలు రూపొందిస్తున్న పాఠ్యపుస్తకాల్లో లింగ గుర్తింపు, లింగ వైవిధ్యం వంటి సున్నితమైన అంశాలపై ఎలాంటి సమాచారం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇది 2019 నాటి ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) చట్టానికి, గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు పూర్తిగా విరుద్ధమని

- మిగతా 2లో..



## కర్ణాటక సీఎంతో రామ్ చరణ్ భేటీ

మైసూరులో పెద్ది షూటింగ్

అదే సమయంలో మైసూరు పర్యటనకు వచ్చిన సీఎం సిద్ధరామయ్య తనను కలవాలని రామ్ చరణ్ కు సీఎం ఆహ్వానం

రామ్ చరణ్ తో ప్రధానంగా సినిమాల గురించి చర్చించిన కర్ణాటక సీఎం

4

జై భీమ్ POWER OF PEOPLE

# ప్రజల 'గోడు' పట్టింపెన్నడు

మొదటి పేజీ తరువాయి

ఎందుకు తీసుకోవడం లేదన్నారు.అదలా ఉండగా ఎన్డి ఎఫ్ఎ నివేదికలో కాంట్రాక్టర్స్ టెండర్ విధానాలను కాంట్రాక్టర్స్ నిర్మాణ విధానాలను కాంట్రాక్టర్స్ కొనసాగించిన నిధుల సేకరణ ఖర్చు రీ డిజైన్ విధానాలను ఎందుకు బయట పెట్టడం లేదన్నారు.గతంలో కరీంనగర్ మిడ్ మానేరు ప్రాజెక్ట్ మధ్యస్థంగా కూలినప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు చేపట్టలేదని నిలదీశారు.సాధారణ ప్రజలు అభివృద్ధికి నోచుకోలేక మానసిక వేదనకు గురి అవుతున్నారన్నారు.6వ అసెంబ్లీ సమావేశం వరకు కాలేశ్వరం ప్రాజెక్టు అక్రమ నిర్మాణం అంటూ లక్ష కోట్ల నిధులు దుర్వినియోగం జరిగాయి అంటూ తెలంగాణ ప్రజలకు సమాచారాన్ని విస్తృతంగా చేరవేస్తూ ప్రచారాలు చేస్తున్న ప్రజా పాలన ప్రభుత్వం నేషనల్ డ్యాన్స్ సేఫ్టీ అథారిటీ సమర్పించిన నివేదికను ఎవరి సమక్షంలో నిర్వహించారో ఏమని నివేదించారో ఎవరిపై చర్యలు తీసుకోమన్నారో క్లారిటీగా ఆధారాలను అసెంబ్లీ సాక్షిగా బయట పెడితే సరిపోతుంది కదా అన్నారు.ప్రతిపక్షాలు నిర్వహించిన పనులలో అక్రమాలు దొర్లాయని పదేపదే నిందలు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సుమారుగా 22 నెలల పాటు పరిపాలన కొనసాగిస్తున్న సందర్భంలో ఎంత శాతం ప్రభుత్వ నిధులను దుర్వినియోగపరచిందో ఎందుకు అంతర్మదనం చేసుకోవడం లేదన్నారు.నీతి మాటలతో ప్రజలను నమ్మిస్తున్నారే తప్ప అనుకున్న స్థాయిలో అభివృద్ధి ఎక్కడ జరుగుతుందో నిరూపించాలని సవాల్ విసిరారు.ఉన్న విశ్వవిద్యాలయాలను అభివృద్ధి పరచాల్సింది పోయి స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ,యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ,తెలంగాణ మహిళా యూనివర్సిటీ,ఈ విధంగా పలు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నిర్మాణం చేపడుతున్నామని ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం ఉన్న విశ్వవిద్యాలయాలను మాత్రం నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు అనుమతి మంజూరు చేయడంలో ఎక్కడలేని ఉత్సుకతను ప్రదర్శిస్తున్న ప్రభుత్వం... అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం ఆర్థిక వనరులను కొదువ లేకుండా సమకూరుస్తామని హామీలు ఇచ్చి పేద విద్యార్థులు చదువుకుంటున్న విశ్వవిద్యాలయాలను పకడ్బందీగా బలోపేతం చేస్తామని ప్రతిజ్ఞలు చేసి హామీలిచ్చి డిపిఆర్ నివేదికలను తెప్పించుకొని వాటికి సంబంధించిన అభివృద్ధి పనుల కోసం ఇప్పటివరకు ఎక్కడ నిధులు మంజూరు చేసిన దాఖలాలు లేవన్నారు.ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని వాళ్ళను ఉన్నపాటుగా ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై లేదా అంటూ ప్రశ్నించారు.ఒకవైపు లక్షల ఎకరాల భూమి వర్షపాతం, వరద ప్రభావాలతో మునిగిపోయి నష్టం జరగగా మరోవైపు సకాలంలో యూరియా అందక రైతులు అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన పరిపాలనలో భాగంగా ముందస్తు యూరియా సరఫరాకు తగిన ప్రణాళికలు సిద్ధపరచాల్సిన ప్రభుత్వం కేంద్రంపై ఆధారపడి చేతులెత్తేసిందన్నారు.ప్రజాపాలనపై ముందు చూపుతున్న ప్రభుత్వం గిదేందంటూ రైతులు నిలదీస్తున్నారన్నారు. ప్రశ్నిస్తున్న వ్యక్తులపై కఠినమైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారే తప్ప ప్రశ్నిస్తున్న విధానాలలో ప్రశ్నిస్తున్న అంశాలలో ప్రభుత్వం ప్రజలకు చేయవలసిన మేలు ఏంటి అనేది మాత్రం పసిగట్టలేకపోతున్నా రన్నారు.ప్రభుత్వం ఏం చేసినా ప్రశ్నించవోద్దు అనే సూక్తి.... కుయుక్తిగా మారిందన్నారు.ప్రజాసేవను విడమరుస్తున్న ప్రభుత్వం వ్యాపారాలను వ్యామోహాలుగా పెట్టుకొని పాలను కొనసాగిస్తున్నట్లుగా తెలంగాణ ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారన్నారు.ఇంచుమించు రెండు సంవత్సరాలు కావస్తున్న ప్రజాసేవ ఎందుకు పదునెక్కడం లేదని నిలదీశారు.వరద బాధితులను ఆదుకోవాల్సిన సమయంలో ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధ ప్రజలు గమనిస్తున్నారన్నారు.రైతులకు న్యాయం చేయాల్సిన సమయంలో ప్రభుత్వం చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధను యావత్ తెలంగాణ రైతాంగం పసిగడుతుందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై మరొకరు నిందలు వేసుకుంటూ విమర్శలు గుప్పించుకుంటూ సకాలంలో రైతులకు యూరియాను సరఫరా చేయలేకపోవడం అసమర్థతకు నిదర్శనం కాదా అంటూ నిలదీశారు.ఆచరణకు సాధ్యం కానీ హామీలను ప్రజా క్షేత్రంలో పెట్టి వాటిని అమరులపరుచకపోవడం మోసం కాదని అడిగారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫెస్టో మొత్తం సగం సగం కొనసాగుతుండగా మిగతా హామీలన్నీ అంతరాయాలు కల్పించబడుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత దయనీయమైన అంశాలలో వికలాంగుల అంశం ప్రధానమైనదిగా తీసుకోవాలన్నారు.దివ్యాంగులను తెలంగాణ ప్రభుత్వం మోసగించినట్లు ఏ రాష్ట్ర ప్రభుత్వం మోసగించలేదన్నారు.దివ్యాంగుల పెన్షన్స్ మొదలుకొని సంక్షేమ మొదలుకొని అభివృద్ధి మొదలుకొని,అధికారపదవులు, నామినేటెడ్ పదవులలో వికలాంగుల రిజర్వేషన్లను అమలు చేయకపోగా రాజకీయంగా అణిచివేస్తూ రాజకీయవాటలో వాళ్లకు రావాల్సిన పదవులను కట్టబెట్టకుండా మభ్యపెడుతూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారన్నారు. దివ్యాంగులబలోపేతంలో ప్రభుత్వం నేటి వరకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయకపోవడం ప్రజాపాలన అభివృద్ధిగా భావించాల్సిందేనా అన్నారు.ప్రశ్నిస్తున్న మీడియాను అణచివేసిన అంత సులువుగా ప్రజలను నమ్మించగలుగుతామనుకోవడం పచ్చి మోసం లాంటిదని గుర్తుకు చేశారు.ప్రశ్నిస్తున్న వాళ్లను అణిచివేయడంతోపాటు మీడియాను నియంత్రించడంతోపాటు సోషల్ మీడియాలో ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న వ్యక్తులను కఠినాతి కఠినంగా శిక్షించడం పనిగా పెట్టుకున్న ప్రభుత్వం అదే తరహాలో అభివృద్ధి చేసి నిరూపించినట్లయితే ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం ఎందుకు కురుస్తుందన్నారు.స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రశ్నించడం అలవాటు నేర్చుకోవాలి సమాజాన్ని ప్రశ్నించాలి ప్రభుత్వాలను ప్రశ్నించాలి ఉద్యమాలు చేయాలి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలి అని ప్రజాక్షేత్రంలో ప్రజలకు సూచనలు ఇస్తుండగా వెనుకకెళ్ళి అణిచివేత ధోరణిని ప్రదర్శిస్తూ అక్రమ పద్ధతిలో పోలీసులను ఉసిగొలిపి కేసుల పాలు చేస్తుండడం అంతా గమనిస్తున్న తెలంగాణ ప్రజలు ప్రజల గోడును పట్టించుకునేది ఎన్నడంటూ సూటిగా ప్రశ్నిస్తున్నారన్నారు.

## వరంగల్ కమిషనరేట్ పరిధిలో కొలువుదీరిన 6683 గణేష్ విగ్రహాలువరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**జై భీమ్ న్యూస్ వరంగల్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 6683 గణపతి ప్రతిమలు పూజలందుకుంటున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ తెలిపారు. గణపతి నవరాత్రులను పురస్కరించుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రశాంతవంతమైన వాతవరణంలో గణపతి నవరాత్రులు కోనసాగుతున్నాయని. వినాయక చవితి పండుగ కొద్ది రోజుల ముందు నుండే వరంగల్ పోలీసుల ప్రజల గణపతి మండపాలన నిర్వహణపై నిర్వహకులతో పాటు ప్రజలు అవగాహన కల్పించడంతో గతంలో ఎప్పుడు లేని విధంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 6683 విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో సెంట్రల్ జోన్ పరిధిలో 2675 విగ్రహాలను నెలకోల్పడగా, ఈస్ట్‌జోన్ పరిధిలో 2043 విగ్రహాలు, లాగే వెస్ట్ జోన్ పరిధిలో 1945 విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరంలో 50%శాతం అధికంగా గణేష్ మండళ్ళు ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా ప్రజలు, మండప నిర్వహకులు సైతం పోలీసుల పిలుపునందుకోని 6526 విగ్రహాలకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీస్ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడం విశేషం. విగ్రహాల సంఖ్య పెరిగిన సంబందిత స్టేషన్ పోలీస్ అధికారులు, సిబ్బంది మాత్రం మరింత ఉత్సహంతో తమ పరిధిలోని ప్రతి గణపతి నవరాత్రి మండళ్ళను సందర్శించడం పాటు, నిర్వహకులు ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లపై పోలీసులు క్షేత్ర స్థాయిలో పరిశీలించడంతో పాటు నిర్వహకులకు పలు సూచనలు చేయడంతో పాటు. ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాల ప్రదేశం వివరాలను ఖచ్చితం తెలుసుకోనేందుకుగాను స్థానిక పోలీసులు స్టేషన్ పరిధిలో విగ్రహాల వివరాలను జియో ట్యాగింగ్ చేయడం జరిగింది. ఈ ఏడాది మొత్తం 6354పైగా విగ్రహాలను జియో ట్యాగింగ్ చేయడం జరిగింది. దీని ద్వారా స్థానిక పోలీస్ అధికారులు పెట్రొలింగ్ సిబ్బంది సైతం పగలు, రాత్రి సమయాల్లో గణపతి మండపాలను సందర్శించడంతో పాటు ఈ మండపాలలో ఏర్పాటు చేసిన పాయింట్ బుక్‌ల్లో పెట్రో సిబ్బంది సంతకాలు చేయడం ద్వారా మండప నిర్వహకులను సైతం అప్రత్తం చేయడం జరుగుతోంది. అలాగే ప్రధానం ప్రతి స్టేషన్ అధికారి తమ పరిధిలో నెలకొల్పబడిన గణేష్ విగ్రహాలను సందర్శించడంతో పాటు, నిర్వహకులను ఎప్పటికుప్పుడు తగిని రీతిలో సూచనలు చేస్తున్నారు. ఇదే రీతిలో త్వరలో నిర్వహించబడే నిరజ్జనం కార్యక్రమానికి సైతం మండప నిర్వహకులు, ప్రజలు సైతం పోలీసుల సూచనలను పాటిస్తూ నిమజ్జన కార్యాక్రమాన్ని విజయవంతం చేయగలరని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.




## ఎమ్మెల్యేగా పోటీకి 21 ఏళ్లు చాలు..

మొదటి పేజీ తరువాయి

కేరళ అసెంబ్లీ ఎన్నికలు, 2029లో దేశ భవిష్యత్తును నిర్దేశిస్తాయని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి డబ్బు, అధికారం, మీడియా మద్దతు లేకపోయినా.. ప్రజల మద్దతు పుష్కలంగా ఉందని తెలిపారు. గత లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను తెలంగాణ నుంచి పోటీ చేయమని ఆహ్వానించామని, కానీ వారు కేరళను తమ కర్మభూమిగా ఎంచుకున్నారని చెప్పారు. బీజేపీ యువత రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని, వారి హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతోందని అన్నారు. "దేశంలో మార్పు తీసుకురాగల శక్తి యువతకు ఉంది. యువతే మా బ్రాండ్ అంబాసిడర్లు. వారి భవిష్యత్తు కోసం వారు చేసే పోరాటం కచ్చితంగా విజయం సాధిస్తుంది" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ఓట్ల దొంగతనానికి వ్యతిరేకంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో పెద్ద ఉద్యమం నడుస్తోందని, అందులో అందరూ చేరాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ అభివృద్ధి నమూనా గురించి మాట్లాడుతూ, 'తెలంగాణ రైజింగ్-2047' లక్ష్యంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. రాష్ట్రంలో కేవలం 55 రోజుల్లో 11,055 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని, 100 నియోజకవర్గాల్లో రూ. 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. యువతలో నైపుణ్యాలను పెంచేందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ఛైర్మన్‌గా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

## పాఠ్యపుస్తకాల్లో ట్రాన్స్‌జెండర్ల అంశాలు

మొదటి పేజీ తరువాయి

వాదించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, పంజాబ్, తమిళనాడు సహా పలు రాష్ట్రాల పాఠ్యపుస్తకాలను సమీక్షించామని, కేరళ మినహా మిగతా అన్ని రాష్ట్రాల్లోనూ ఈ అంశాలను వ్యవస్థాగతంగా విస్మరించారని పిటిషన్‌లో తెలిపారు. ఇలాంటి సిలబస్ కారణంగా విద్యార్థుల్లో ట్రాన్స్‌జెండర్లపై అవగాహన లోపించి, వివక్ష, చిన్నచూపు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత విధానం రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15, 19, 21, 21%ూ%లను ఉల్లంఘించడమేనని స్పష్టం చేశారు. దేశంలో జాతీయ అక్షరాస్యత సగటు 74 శాతంగా ఉంటే, ట్రాన్స్‌జెండర్లలో ఇది కేవలం 57.06 శాతంగానే ఉందని గణాంకాలను ఉటంకించారు. సామాజిక వివక్ష, విధానపరమైన నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి నెలకొందని పేర్కొన్నారు. దేశంలోని 23 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాలనే అనుసరిస్తున్నందున, ఈ అంశాలను సిలబస్‌లో చేర్చడం ద్వారా సామాజిక న్యాయం జరుగుతుందని వివరించారు. వయసుకు తగినట్లుగా, శాస్త్రీయబద్ధమైన సమాచారంతో ట్రాన్స్‌జెండర్ల అంశాలను పాఠ్యాంశాల్లో చేర్చేలా ఎన్‌సీఈఆర్‌టీ, ఎస్‌సీఈఆర్‌టీలను ఆదేశించాలని పిటిషనర్ కోరారు. ఈ వ్యాజ్యంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టనుంది.

## కే.యూ మహిళా పీ.జీ కాలేజీ నూతన ప్రిన్సిపాల్‌గా డాక్టర్ బి.ఎస్.ఎల్. సౌజన్య నియామకం



**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

సుబేదారి, కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా పి.జి. కాలేజీ నూతన ప్రిన్సిపాల్ గా డాక్టర్ బి.ఎస్.ఎల్.సౌజన్య ను నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారి చేసారు, డాక్టర్ సౌజన్య ప్రస్తుతం పరిక్షల విభాగ అదనపు పరిక్షల నియంత్రణ అధికారిణి గా ఉన్నారు, గతం లో డాక్టర్ సౌజన్య జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ గా, యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ పరిక్షల విభాగ కంట్రోలర్ గా, గణిత శాస్త్ర విభాగ పాఠ్య ప్రణాలిక అధ్యక్షురాలు గా ఉన్నారు, డాక్టర్ సౌజన్య గతం ఇదే కళాశాల కు ప్రిన్సిపాల్ గా 3 సంవత్సరాలు పనిచేసారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ సౌజన్య ను అబినందిచారు.

## సినీ నిర్మాత అల్లు అరవింద్ ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

సినీ నిర్మాత అల్లు అరవింద్ తల్లి, దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వాహనదారుణ్ణి హాస్పిటల్ కు చేర్చిన దామెర ఎస్సై



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

ములుగు ల్యాదేల్లా మార్గంలో కోతి అడ్డురావడంతో వాహనం మీద నుండి కిందపడి తీవ్ర గాయాలతో రోడ్డుపై పడి ఉన్న వ్యక్తిని గమనించిన దామెర ఎస్సై అశోక్ తక్షణమే స్పందించి స్థానికులతో కలిసి గాయపడి వ్యక్తిని ఎస్.ఐ అంబులెన్సు ఎక్కించి చికిత్స కోసం హాస్పిటల్ కి తరలించడం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంపై ఎస్. ఐ స్పందించిన తీరును స్థానికులు, ఇతర వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.



# రైతాంగ కోసమే రాజన్న పాదయాత్ర





**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

స్టేషన్ ఘన్‌పూర్ నియోజవర్గ ప్రజలకు తాగు సాగు నీరు కోసం తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ శాసనసభ్యులు తాటికొండ రాజయ్య చేస్తున్న పాదయాత్రను వేలేరు మండల కేంద్రంలో ఆదివారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ...చాడ సరితా రెడ్డి ఆత్మశాంతి చేకూరాలని మౌనం పాటించారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలకే కాకుండా చుట్టుపక్కన ఉన్న నియోజకవర్గ ప్రజలకు, రైతులకు రాజన్న చేస్తున్న పాదయాత్రతో మంచి జరుగుతుంది. ఈ ప్రభుత్వం రైతులకు ఎరువులు, విత్తనాలను సకాలంలో అందించలేకపోతోంది. రాజన్న తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే... ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలు రాజన్నను దీవించి, తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించారు. ఉద్యమ స్ఫూర్తితో రేపటి రోజున రాజన్నకు అండగా నిలవాలి. త్యాగాలకు కేరాఫ్ రాజన్న, కానీ స్టేషన్ ఘన్‌పూర్ ప్రజలు, గులాబీ శ్రేణులతో కష్టంతో గెలిచిన వారు నేడు ఏ పార్టీలో ఉన్నారో కనీసం చెప్పుకోలేని స్థితిలో ఉన్నారు. రైతులు, ప్రజల కోసం రాజన్న తాపత్రయపడుతుంటే... ఇక్కడి ఒకరు బిడ్డను ఎంపీ చేయాలని తాపత్రయం పడ్డారు.

**అవకాశవాద రాజకీయ నాయకులతో జాగ్రత్త..**

ఈ రోజు ఈ పాదయాత్రకు వచ్చే ముందు ఈ నియోజకవర్గ రైతులతో మాట్లాడాను. కొంత మంది రైతులు యూరియ దొరకడం లేదని అంటున్నారు. కరెంటు రావడం లేదని అంటున్నారు. రైతులు అందరూ ముక్తకంఠంతో మళ్లీ కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారు. ఈ నియోజకవర్గ ప్రజల్లో కొందరితో మాట్లాడుతుంటే... ప్రజలను మోసగించిన నాయకుడికి గుణపాఠం చెప్పాలని అనుకుంటున్నారు. ఉప ఎన్నిక ఎప్పుడు వచ్చిన బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని అనుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలను మోసగించిన నాయకుడికి రాజకీయ సమాధి చేస్తామని ప్రజలు చెబుతున్నారు... అయితే ప్రజలను పోలీసులతో బెదిరింపులకు పాల్పడతున్న మోసగాడికి ప్రజలు ఓటుతో బుద్ధి చెబుతారు. ఓ వ్యక్తి కమిట్మెంట్ ఉన్న నాయకుడు అంటాడు... బిడ్డను ఎంపీ చేయడానికా, ఆస్తులు పెంచుకోవడానికా, బంగ్లా మీద బంగ్లా కట్టడానికా, భూములు పెంచుకోవడానికా అని ప్రశ్నించారు. అధికారం ఉన్నా, లేకున్నా కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో రాజన్న ప్రజాక్షేతంలో ప్రజల పక్షాన పోరాడుతున్నాడు. 73 ఏండ్లు వచ్చిన నీకు... ఒక పార్టీ బీ ఫామ్ మీద గెలిచి మరో పార్టీలోకి వెళ్లడం తగదని ప్రజలు చెబుతున్నారు. నీ అనుభవం పార్టీలను, సామాజిక ఉద్యమాలను చీల్చడంలో ఉంది. అభివృద్ధికి కేరాఫ్ అంటావు... ఏదయ్యా నీ అభివృద్ధి మొన్న రైతులకు కనీసం నీళ్ల ఇయ్యలేకపోయావు, మోటార్లు ఆన్ చేయలేకపోయావు, ఇప్పుడు రైతులకు కనీసం యూరియ ఇవ్వలేకపోతున్నావు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్లి నీవు అభివృద్ధి చెందుతున్నావు. ఘన్‌పూర్ ప్రజలకు ఓ నేత చేసిన అన్యాయాన్ని అందరికి వివరించి చెబుతా పార్టీ నాయకుల జోలికి వచ్చే పోలీసులకు చెబుతున్నాము... అధికార పార్టీ నాయకుల మాట విని మా గులాబీ శ్రేణులను ఇబ్బంది పెట్టాలని చూస్తే ఊరుకోం... ప్రజా పోరాటం, న్యాయ పోరాటం చేస్తాం. ధైర్యంగా ప్రజల పక్షాన పోరాడుదాం... మీ అందరి వెంట నేనుంటా. గతంలోనూ ఉప ఎన్నికలు వస్తే ధర్మసాగర్ మండలంలో ఇళ్ల ఇళ్ల తిరిగినా... రేపు ఉప ఎన్నికలు ఎప్పుడు వచ్చినా... ఇక్కడే ఉండి బీఆర్ఎస్ పార్టీ, గులాబీ జెండాను ఎగరవేసేందుకు కృషి చేస్తా.. ఖబడ్దార్ శ్రీహరి... బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేశావు, ఘన్‌పూర్ ప్రజలకు ద్రోహం చేశావు, రేపు ఇక్కడి ప్రజలకు నీకు రాజకీయ రిటైర్మంట్ ప్రకటించబోతున్నారు. నీ రాజకీయ జీవితానికి చరమగీతం పాడుతారు. రాజన్న పాదయాత్రను విజయవంతం చేద్దాం..

# దేవాదుల ఎత్తిపోతల పథకం ఉమ్మడి వరంగల్ జిల్లాకు వర ప్రదాయని

**ఈ ప్రాజెక్టు ద్వారా ఆరు లక్షల ఎకరాలకు సాగు నీరు**
**దేవాదుల ఫేజ్ 3 ప్యాకేజీ 6 పనులకు 1015 మంజూరుకు క్యాబినెట్ ఆమోదం.**
**ప్యాకేజీ 6పనుల ద్వారా 4నియోజకవర్గాలలో 78వేల ఎకరాలకు సాగు నీరు**
**గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ప్రాజెక్ట్ పూర్తి కాలేదు అప్పుడు ఆ ప్రభుత్వానికి కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుపై మాత్రమే దృష్టి ఉండేది**
**కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత దేవాదుల ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇచ్చింది..**
**సీ.ఎం రేవంత్ రెడ్డి నిన్న వెంటనే అవసరమైన బడ్జెట్ మంజూరు ఇచ్చారు**
**4నియోజకవర్గాల ప్రజల తరుపున సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు**

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్ 3 ప్యాకేజీ 6 పనులు పూర్తి చేయడానికి 1015కోట్ల నిధుల మంజూరు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, మంత్రి వర్గానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ఉమ్మడి వరంగల్ జిల్లాకు వరప్రదాయని అని అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని చెప్పారు. దేవాదుల ఫేజ్ 3 ప్యాకేజీ 6 ద్వారా స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి, వర్దన్నపేట, తుంగతుర్తి నియోజకవర్గాలలో 78వేల ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం ఉందని తెలిపారు. కానీ గత ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో అప్పట్లో ప్రాజెక్టు పూర్తి కాలేదని, ఆ ప్రభుత్వం కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుపై మాత్రమే దృష్టి పెట్టిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత దేవాదుల ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇచ్చిందని కడియం శ్రీహరి తెలిపారు. ఇంకో 2 నుండి 3 వేల కోట్లు ఖర్చు చేస్తే ప్రాజెక్ట్ పూర్తవుతుందని అన్నారు. అనేక సార్లు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రిని కలిసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇటీవల పనుల కోసం టెండర్లు పిలిచినా, కేటాయించిన టెండర్ అమౌంట్ సరిపోవడం లేదని కాంట్రాక్టర్లు పనులను నిలిపివేశారని వివరించారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి, అవసరమైన బడ్జెట్‌ను పెంచి ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. దీంతో ప్రాజెక్ట్ పనులు మళ్లీ ప్రారంభమవనున్నాయని, తాము అడిగిన వెంటనే ఈ సాంక్షన్ ను ఇచ్చినందుకు నియోజకవర్గాల ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని కడియం శ్రీహరి తెలిపారు.



# "దళిత నేత" అన్న ఒక్క మాటకే ఆగ్రహం - ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ ప్రవీణ్ కుమార్ మరోసారి ఏబీఎన్ చానల్‌ను బహిష్కరిస్తున్నానని ప్రకటించారు. ఏదైనా అలవాటు మానేయడం.. లేదా బహిష్కరించడం ఒక్క సారే చేస్తారు.. మళ్లీ మళ్లీ చేస్తే దానికి విలువ ఉండదు. కానీ ఆర్ఎస్ ప్రవీణ్ .. గతంలోనూ బహిష్కరించి..ఇప్పుడు కూడా బహిష్కరించారు. మళ్లీ కోపం వస్తే మరోసారి బహిష్కరిస్తారు .. అందులో విశేషం ఏమీ ఉండదు. కానీ అసలు ఎందుకు కోపం వచ్చిందో ఆయన చెప్పిన కారణం చూస్తే.. ఇలా కూడా అనిపిస్తుందా అని ఆశ్చర్యం కలగడం నిజమే. అసలు ఎందుకు కోపం వచ్చిందంటే.. దళిత నేత ఆర్ఎస్ ప్రవీణ్ తో కేసీఆర్ ఆరోపణలు చేయిస్తున్నారా.. ఆయనను పావుగా వాడుకుంటున్నారా అని ఓ డిబేట్ లో ప్రోమోలో వాక్యం వాడారు. ఇటీవల ఆర్ఎస్ ప్రవీణ్ కు ఎక్కువగా మీడియా ముందుకు వచ్చే చాన్స్ ఇస్తున్నారు. కాళేశ్వరంతో పాటు ఇతర అంశాలపై మాట్లాడుతున్నారు. అదే అంశాన్ని వెంకటకృష్ణ తన టాపిక్ లో చెప్పారు. అయితే దళిత నేత అని ట్యాగ్ పెట్టినందుకు ఆర్ఎస్ ప్రవీణ్ కు కోపం వచ్చింది. ఏబీఎన్ ఆర్కేకు, వెంకటకృష్ణకు కులపిచ్చి అని మండిపడ్డారు. నిజానికి దళిత నేత ఆర్ఎస్ ప్రవీణ్ అని చెప్పడం అంటే ఆయనకు గౌరవం ఇచ్చినట్లే. ఎందుకంటే ఆ వర్గం కోసమే ఆయన రాజకీయాలు చేస్తున్నారు. చాలా సార్లు చెప్పారు కూడా. బీఎస్పీలో చేరికకూ కారణం అదే. స్వేరో అనేసంస్థను దళిత బిడ్డల కోసం నడుపుతున్నారు. అలాగే దళిత అంశాలపై విస్తృతంగా స్పందిస్తూంటారు. తన స్నేహితుడు..ఏపీకి చెందిన మరో ఐపీఎల్ సునీల్ కుమార్ కు కష్టం వచ్చినప్పుడు దళితకార్డును సోషల్ మీడియా బలంగా ప్రయోగిస్తూ ఉంటారు. అయినా



తనను దళిత నేత అన్నందుకు ఆయన ఫీల్ అవడం కాస్త విచిత్రమే. ఆయన ఉద్దేశంలో.. దళితుడ్ని అయినందుకే కేసీఆర్ తనకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని%లా%కావొచ్చు..కానీ అలా అన్నారని వ్యతిరేకించడం మాత్రం .. వేరే అర్థాలకు దారి తీస్తుందన్న సెటైర్లు వినిపిస్తున్నాయి.

# లైన్ ఇన్స్పెక్టర్ రౌతు రమేష్ సేవలు ఆదర్శనీయం

**జిల్లా సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ మధుసూదన్ రావు**



**హన్మకొండ జిల్లా (హాసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరి విద్యుత్ సంస్థలో 33 సంవత్సరాలుగా హెల్పర్ ప్రస్థానం ప్రారంభమై లైన్ ఇన్స్పెక్టర్ గా వినియోగదారులకు ఎంతో సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నామని హనుమకొండ జిల్లా సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ మధుసూదన్ రావు అభిప్రాయపడ్డారు. ఆదివారం రోజు నాగారం సబ్ స్టేషన్ లో పదవి విరమణ చేస్తున్న రౌతు రమేష్ కుమార్ ఇన్స్పెక్టర్ సన్మాన సమావేశంలో మాట్లాడారు. రమేష్ కుమార్ ఒకపక్క ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే మరోపక్క దళిత బహుజన పక్షాన అనేక పోరాటాలు చేసిన నాయకుడని ఆయన వ్యక్తం చేశారు. లైన్ ఇన్స్పెక్టర్ రౌతు రమేష్ సేవలు ఆదర్శనీయం అని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా తన జీవితాన్ని ఉద్యోగ ఉద్యోగం పట్ల నిబద్ధతను చాటుకున్న రమేష్ ను ఆయన అభినందించారు. ఈ సన్మాన కార్యక్రమానికి రూరల్ తరుణ్ ఏఈ అధ్యక్షత వహించారు ఈ సమావేశంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా రమేష్ తన విధి నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని గతంలో వినియోగదారుల పట్ల ఆయన చేసిన సేవలు మరువలేను అని ఆయన అన్నారు విద్యుత్ సంస్థలో పనిచేయడం తను ఏలాంటి సమస్యలున్న వాటిని పరిష్కరించేందుకు అధికారులకు రమేష్ కుమార్ సహకరించేవాడని ఈ సందర్భంగా అధికారులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. దానయ్య. హసన్పర్తి సురేష్ కుమార్ లైన్మెన్, సురేష్ ,రాజకుమార్, శ్రీనివాస్ సబ్ ఇంజనీర్, వెంకటేశ్వర్లు తదితరులు ఈ సమావేశం లో పాల్గొనారు.

# ఉరుసు దర్గా అన్నపూర్ణ భోజనం వద్ద అశ్లీలం

**అన్నపూర్ణ భోజనం డబ్బా వెనుక అసాంఘిక కార్యకలాపాలు!**






**వరంగల్ జై భీమ్ న్యూస్**

కరీమాబాద్ ఉరుసు దర్గా ఆటో స్టాండ్ దగ్గర రాష్ట్ర ప్రభుత్వం మరియు హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా మున్సిపల్ సిబ్బందితో కలిసి ఏర్పాటుచేసిన ఐదు రూపాయల భోజనం కార్యక్రమం ఎంతోమంది పేదల కడుపు నింపుతుంటే మరొక పక్కన పని పాట లేకుండా భోజనం చేసి సోమరిపోతుల తయారై, ఆటో కోసం వచ్చిపోయే వాళ్లను, పనులపై వివిధ ప్రాంతాలకు వెళ్లే వాళ్లను బనాయిస్తూ, విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ తీవ్రమైన బూతు పురాణాన్ని వినిపిస్తూ, మరి కొంతమంది గంజాయి సేవిస్తూ తలనొప్పిగా మారారు. మరి కొంతమంది అక్కడే మూత్ర విసర్జన చేస్తూ దుర్వాసన మరియు అంటువ్యాధులు ప్రబలడమే కాకుండా కనీసం 10 మంది కడుపు నింపే అన్నపూర్ణ భోజనశాల అని కూడా మరిచిపోయి బరితెగించారు అని నగర ప్రజలు కొంతమంది బాధపడుతున్నారు. ఆటో అడ్డ వద్ద ఒకరిద్దరూ చిల్లరగా పనీపాటా లేకుండా అసాంఘిక కార్యకలాపాలు చేస్తూ చాలామందిని మానసికక్షోభకు గురి చేస్తున్నారు అని వాపోయారు. ఎన్నిసార్లు వాళ్లపై 100 డయల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. ఇకనైనా మున్సిపల్ సిబ్బంది స్పందించి పరిశుభ్రతను పాటించాలని, పోలీస్ సిబ్బంది స్పందించి ఇలాంటి తాగుబోతులను అరికట్టాలని వేడుకుంటున్నారు.

# కర్ణాటక సీఎంతో రామ్ చరణ్ భేటీ

**మైసూరులో పెద్ది షూటింగ్**

**అదే సమయంలో మైసూరు పర్యటనకు వచ్చిన సీఎం సిద్ధరామయ్య**

**తనను కలవాలని రామ్ చరణ్ కు సీఎం ఆహ్వానం**

**రామ్ చరణ్ తో ప్రధానంగా సినిమాల గురించి చర్చించిన కర్ణాటక సీఎం**

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ ఆదివారం నాడు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. రామ్‌చరణ్ ప్రస్తుతం తన కొత్త సినిమా షూటింగ్ కోసం మైసూరులో ఉన్నారు. అదే సమయంలో, సీఎం సిద్ధరామయ్య కూడా మైసూరు పర్యటనకు విచ్చేశారు. ఈ క్రమంలో, ఆయన రామ్ చరణ్ ను ఆహ్వానించారు. ఈ నేపథ్యంలోనే రామ్ చరణ్... మైసూరులో సీఎం సిద్ధరామయ్యను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు కాసేపు మాట్లాడుకున్నారు. ప్రస్తుతం రామ్‌చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న 'పెద్ది' సినిమా చిత్రీకరణలో పాల్గొంటున్నారు. ఈ షూటింగ్ కొన్ని రోజులుగా మైసూరులో జరుగుతోంది. ఇదే సమయంలో సీఎం సిద్ధరామయ్య కూడా నగరంలో ఉండటంతో, రామ్‌చరణ్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ భేటీలో రామ్‌చరణ్ ముఖ్యమంత్రిని శాలువాతో సత్కరించగా, సిద్ధరామయ్య కూడా చెర్రీకి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సమావేశంలో ఇద్దరూ ప్రధానంగా సినిమాల గురించి చర్చించుకున్నట్లు సమాచారం. 'పెద్ది' చిత్రానికి సంబంధించి మైసూరులో ప్రస్తుతం ఓ భారీ పాటను చిత్రీకరిస్తున్నారు. ఏకంగా వెయ్యి మంది డ్యాన్సర్లతో ఈ పాటను ఎంతో గ్రాండ్‌గా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2026 మార్చి 27న విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.



# రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో బ్యాంకులో గోల్డ్ లోన్ ఖాతాలలో అవకతవకలు

**అరెస్టయిన నిందితులు మొత్తం సంఖ్య 44 (ఇందులో ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులు)**

**రికవరీ అయిన బంగారు నగలు 15.237 కిలోల బంగారు ఆభరణాలు**

**రికవరీ అయిన నగదు రూ.1,61,730/-**



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

ఈ నెల 23వ తేదీ ఉదయం 10.00 గంటల సమయంలో రితేష్ కుమార్ గుప్తా, రీజినల్ మేనేజర్, ఎస్బీఐ చెన్నూర్ పీఎస్ చెన్నూర్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు ప్రకారం బ్యాంకులో 402 గోల్డ్ లోన్ ఖాతాల ఆభరణాలు (25.17 కిలోల బంగారం) విలువ రూ. 12.61 కోట్లు, నగదు రూ. 1.10 కోట్లు దుర్వినియోగం చేయబడి దొంగిలించబడ్డాయి. ఈ ఫిర్యాదు అందుకున్న వెంటనే రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్, ఏ. భాస్కర్, ఐపీఎస్ డీసీపీ మంచిర్యాల్ పర్యవేక్షణలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు బాధ్యతను ఏ. వెంకటేశ్వర్, ఏసీపీ జైపూర్‌కు అప్పగించారు. దర్యాప్తు అధికారి, ప్రత్యేక బృందాలు బ్యాంకును తనిఖీ చేసి, సాంకేతిక ఆధారాలను సేకరించి, క్యాషియర్ నరిగె రవీందర్ ఖాతాలో ఆడిట్ నిర్వహించగా భారీగా అనుమానాస్పద డిపాజిట్లు ఉన్నట్లు తేలింది. ప్రధాన నిందితుడు నరిగె రవీందర్ (క్యాషియర్)ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా, ఆయన చెప్పిన ప్రకారం అక్టోబర్ 2024కు ముందే ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లో రూ. 40 లక్షలు పోగొట్టుకున్నాడు. తన నష్టాన్ని పూడ్చుకోవడం కోసం, మరింత బెట్టింగ్ కొనసాగించడానికి బ్రాంచ్ మేనేజర్ వెన్నపురెడ్డి మనోహర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి లక్కాకుల సందీప్‌తో కలిసి మోసానికి పాల్పడ్డాడు. బ్యాంక్ కరెన్సీ ఛెస్ట్ యొక్క తాళం మేనేజర్, క్యాషియర్ సంయుక్త ఆధీనంలో ఉండేది. మేనేజర్ వెన్నపురెడ్డి మనోహర్ తన తాళాన్ని క్యాషియర్‌కు ఇచ్చినాడు. దాన్ని ఉపయోగించుకుని, నరిగె రవీందర్, క్యాషియర్, మేనేజర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి సహకారంతో బంగారం, నగదు దొంగిలించేందుకు పథకం రచించాడు. అక్టోబర్ 2024 నుండి తరచూ గోల్డ్ లోన్ చెస్ట్ నుండి బంగారం తీసి, తన స్నేహితులు %-% కొంగోండి బీరష్ (సేల్స్ మేనేజర్, ఎస్ బి ఎఫ్ సి మంచిర్యాల), కొడాటి రాజశేఖర్ (కస్టమర్ రిలేషన్ మేనేజర్, ఎస్ బి ఎఫ్ సి మంచిర్యాల), బొల్లి కిషన్ (సేల్స్ ఆఫీసర్, ఎస్ బి ఎఫ్ సి మంచిర్యాల్)కు అప్పగించేవాడు. వీరు ఆ బంగారాన్ని ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలలో తాకట్టు పెట్టి, డబ్బును తమ ఖాతాల్లో జమ చేసి, కొంత కమిషన్ తీసుకుని మిగతా మొత్తాన్ని క్యాషియర్ రవీందర్‌కి బదిలీ చేసేవారు. ఇప్పటివరకు నిందితులు 10 ప్రైవేట్ గోల్డ్ లెండింగ్ కంపెనీలలో (ఎస్బిఎఫ్సి, ఇండిల్ మనీ, ముతూట్ ఫైనాన్స్ లిమిటెడ్, గోదావరి అర్బన్, మణప్పురం, ముతూట్ ఫిన్ కోర్ప్, ముతూట్ మినీ) 44 మంది పేర్లపై 142 గోల్డ్ లోన్లు తీసుకున్నారు. అలాగే, క్యాషియర్ నరిగె రవీందర్ బ్రాంచ్ మేనేజర్‌తో కుమ్మక్కై తన భార్య, మరిది, స్నేహితుల పేర్లతో తప్పుడు గోల్డ్ లోన్లు 42 మంజూరు చేసి, బంగారం లేకుండానే రూ. 1.58 కోట్లు (అంటే 4.14 కిలోల బంగారం తాకట్టు పెట్టినట్లు చూపించారు) విత్‌డ్రా చేసుకున్నాడు. అంటే వాస్తవ నష్టం 21 కిలోల బంగారం విలువ. అలాగే క్యాషియర్ రవీందర్, ఏటీఎంలలో నగదు రీఫిల్ చేసే సమయంలో కూడా డబ్బు అపహరించేవాడు. దర్యాప్తు అధికారి ఇప్పటివరకు 3 బ్యాంకు అధికారులు, వారికి తోడ్పడిన 41 మందితో కలిపి మొత్తం 44 నిందితులను అరెస్టు చేశారు. ఈ కేసులో ఇప్పటివరకు ఎస్.బి.ఎఫ్.సి, ఇండిల్ మనీ, గోదావరి అర్బన్, ముతూట్ మినీ మరియు ఐఐఎఫ్ఎల్ నుంచి 15.23 కిలోల బంగారు నగలు రికవరీ అయినాయి. మిగతా బంగారు ఆభరణాలు ముతూట్ ఫైనాన్స్ లిమిటెడ్, మణప్పురం మంచిర్యాల, ముతూట్ ఫిన్ కార్ప్, ముతూట్ ఫిన్ చెన్నూర్ మరియు ముత్తుట్ మినీ చెన్నూర్ లో నుంచి రికవరీ చేయబడవలసి ఉంది. గోల్డ్ లోన్ కంపెనీ మేనేజర్ ల పాత్ర పై విచారణ జరుగుతుంది. ఈ కేసును తక్కువ కాలంలోనే చాకచక్యంగా ఛేదించినందుకు ఏ. భాస్కర్, ఐపీఎస్ డీసీపీ మంచిర్యాల్, ఏ. వెంకటేశ్వర్ ఏసీపీ జైపూర్, శ్రీ దేవేందర్ రావు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చెన్నూర్, ఆర్. బన్సీలాల్ సీఐ చెన్నూర్ రూరల్, డి. వేను చందర్ సీఐ శ్రీరాంపూర్, ఏ. ఆశోక్ సీఐ మంచిర్యాల్ రూరల్, కె.నరేష్ కుమార్ ఇన్స్పెక్టర్ డబ్ల్యూపిఎస్, బాబురావు ఇన్స్పెక్టర్ సీసీఎస్ , ఎస్ఐలైన పి. సుబ్బారావు, శ్రీధర్, రాజేందర్, శ్వేత, సంతోష్, లక్ష్మీ ప్రసన్న, కోటేశ్వర్, ఉపేందర్ రావు, చంద్రశేఖర్, రవి, హెడ్ కానిస్టేబుళ్లైన శంకర్, రవి, పీసీలైన రమేష్, ప్రతాప్, తిరుపతి, లింగమూర్తి తదితరులను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అభినందించారు.

# జాన్వీ కపూర్ చెప్పిన 'పరమ్ సుందరి' కబుర్లు

**'పరమ్ సుందరి' సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉన్న నటి జాన్వీ**

**ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఆసక్తికర ఫొటోలు, వీడియోల పోస్ట్**

**సుందరి పాత్రకు ఇష్టమైన విషయాలంటూ అభిమానులతో పంచుకున్న వైనం**

**ఏనుగుతో ఫోజులు, శాస్త్రీయ నృత్యంతో ఆకట్టుకున్న బ్యూటీ**

**సహనటుడు సిద్ధార్థ్ మల్హోత్రాతో ఉన్న ఫొటో షేర్**

**డ్యాన్స్ షోలో తల్లి శ్రీదేవిని గుర్తుచేసుకున్న జాన్వీ కపూర్**

తన కొత్త రొమాంటిక్ కామెడీ చిత్రం 'పరమ్ సుందరి' ప్రమోషన్స్‌లో భాగంగా నటి జాన్వీ కపూర్ సోషల్ మీడియాలో చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ సినిమాలో ఆమె పోషించిన 'సుందరి' పాత్రకు సంబంధించిన కొన్ని ఇష్టమైన విషయాలను అభిమానులతో పంచుకున్నారు. తన నటనతో మంచి ప్రశంసలు అందుకుంటున్న ఈ బ్యూటీ, సినిమా ప్రమోషన్ల కోసం వినూత్నంగా ముందుకు వెళ్తున్నారు. తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో, జాన్వీ కొన్ని ఫొటోలు, వీడియోలతో కూడిన ఒక ఆల్బమ్‌ను పోస్ట్ చేశారు. ఇందులో ఒక ఏనుగుతో నవ్వుతూ ఫోజులివ్వడం, శాస్త్రీయ నృత్య భంగిమలతో ఆకట్టుకోవడం వంటివి ఉన్నాయి. తన సహనటుడు సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి దిగిన ఫొటోను, తలలో అందమైన గజ్రా పెట్టుకున్న స్టిల్‌ను కూడా పంచుకున్నారు. కొన్ని చిత్రాల్లో సుందరి పాత్ర గెటప్‌లో నమస్కరిస్తూ, మరికొన్నింటిలో సరదాగా నాలుక బయటపెట్టి చిలిపిగా కనిపించారు. చివరగా, తన ఐప్యాడ్ చూస్తూ సేద తీరుతున్న ఫొటో కూడా ఈ పోస్టులో ఉంది. "సుందరికి ఇష్టమైన కొన్ని విషయాలివే

ParamSundari ఇప్పుడు థియేటర్లలో" అని జాన్వీ ఈ పోస్టుకు

క్యాప్షన్ జోడించారు. ఇదిలా ఉండగా, 'పరమ్ సుందరి' ప్రమోషన్ల కోసం

ఇటీవల 'సూపర్ డ్యాన్సర్ చాప్టర్ 5' అనే డ్యాన్స్ షోకు జాన్వీ

హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె తన తల్లి, దివంగత నటి శ్రీదేవిని

